## ఇండస్ట్రియల్ కారిడార్'కు గుంతల శాపం..!



- వర్షం వస్తే రోడ్డు మాయం... ప్రమాదమే ప్రత్యక్షం..!
- అభివృద్ధి మాటల్లోనే... రోడ్లు మాత్రం గుంతల్లోనే..!

8


# నవజ్యోతి

తెలుగు దినపత్రిక

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 01 సంచిక : 276 | ఎడిటర్.: మన్నే లక్ష్మణ్ | వెల:5/- | పేజీలు: 8 | శనివారం 25-07-2026


## అలంఖాన్ గూడ లో తాగునీటి కోసం ప్రజల తిప్పలు..!

- మూడేళ్లుగా పరిష్కారం కాని నీటి సమస్య – అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం...



7



డ్రగ్స్ నియంత్రణకు

## కఠిన చర్యలు

- విద్యా సంస్థల యాజమాన్యాలకూ బాధ్యతలు
- ప్రత్యేక చట్టంపై అధ్యయనానికి సీఎం ఆదేశం
- టోల్‌ఫ్రీ, క్యూఆర్ కోడ్ వ్యవస్థపై పరిశీలన

2

రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



# భారత్ అభివృద్ధిలో భాగస్వాములు కండి

- భారత్–రొమేనియా వ్యాపార వేదికలో ద్రౌపది ముర్ము
- పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యానికి ఆహ్వానం
- 'వికసిత్ భారత్–2047' లక్ష్యాలను వివరించిన రాష్ట్రపతి

2

భారత్-రొమేనియా ద్వైపాక్షిక ఆర్థిక, పారిశ్రామిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రొమేనియా రాజధాని బుఖారెస్ట్‌లో నిర్వహించిన భారత్-రొమేనియా వ్యాపార వేదిక సమావేశంలో పాల్గొన్నారు. రొమేనియా అధ్యక్షుడు నికుషోర్ డాన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి రొమేనియా ప్రభుత్వ ప్రతినిధులు, ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# నకిలీ సంతకాలతో ప్రభుత్వ పథకాల మోసం



- కల్యాణలక్ష్మి దరఖాస్తుల్లో గెజిటెడ్ సంతకంలో తేడాతో బట్టబయలైన బాగోతం..
- ఇంటర్నెట్ నిర్వాహకుడు, అతని కుమారుడితో పాటు మరో వ్యక్తి అరెస్ట్

**భిక్కనూరు/కామారెడ్డి జులై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కోసం సమర్పించిన దరఖాస్తుల్లో గెజిటెడ్ అధికారి సంతకంలో తేడాను గుర్తించిన అధికారుల అప్రమత్తతతో నకిలీ ధ్రువపత్రాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (ఆర్ఎంఓ) డాక్టర్ చందరి సంతోష్ సంతకం, అధికారిక రబ్బర్ ముద్రను నకిలీగా ఉపయోగించి ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు సిద్ధం చేసిన కేసులో భిక్కనూరు మండలానికి చెందిన ఓ ఇంటర్నెట్ కేంద్ర నిర్వాహకుడు, మిగతా 2 లో..



## సాంకేతిక రంగంలో కర్ణాటకకు గ్లోబల్ గుర్తింపు

- బెంగళూరు టెక్ సమ్మిట్‌కు సన్నాహక సమావేశం
- ఆవిష్కరణలకు ఊతమిచ్చే కొత్త సంస్థల ప్రారంభం
- 'ఏఐ అండ్ బియాండ్' థీమ్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

**బెంగళూరు, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

బెంగళూరు టెక్ సమ్మిట్–2026కు ముందు నిర్వహించిన వార్షిక ప్రధాన కార్యనిర్వాహకుల అల్పాహార సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల ప్రధాన కార్యని ర్వాహకులు, పారిశ్రామిక వేత్తలు, ఆవిష్కర్తలు, పెట్టుబడి దారులతో సమావేశమయ్యారు. కర్ణాటకపై అంత ర్జాతీయ పరిశ్రమల విశ్వాసం రాష్ట్ర మిగతా 2 లో..

## బీఆర్ఎస్‌పై మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు

- విద్యార్థుల అంశంపై కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్న టీపీసీసీ అధ్యక్షుడు
- ధర్నా చౌక్ ఉద్యమాలపై ఘాటు వ్యాఖ్యలు, ఆరోపణలు
- నీట్, పరీక్షల లీకేజీలపై ఆరోపణలు
- ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన చరిత్ర ఆ పార్టీదే

2



## మంత్రి రాజీనామాపై రాహుల్ పట్టుబాటు

- ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకుంటేనే చర్చలంటూ స్పష్టం
- నీట్ పేపర్ లీక్‌పై లోక్‌సభలో ప్రతిష్టంభన
- విద్యార్థుల డిమాండ్లను మరోసారి ప్రస్తావించిన విపక్షం

2





2

## పాఠశాల అల్పాహార పథకానికి సీఎస్ఆర్ నిధులు

- దివీస్, అరబిందో ఫార్మా నుంచి రూ.22.18 కోట్లు
- ముఖ్యమంత్రి సమక్షంలో హరే కృష్ణ ఫౌండేషన్‌కు చెక్కుల అందజేత
- రైతులకు తోడ్పాటుతో పథకం అమలుపై ప్రభుత్వ దృష్టి

## యువతే దేశ భవిష్యత్తు: కేటీఆర్




- విద్యార్థుల ఉద్యమానికి బీఆర్ఎస్‌వీ సంఘీభావం
- ఇందిరాపార్క్‌లో నిరసనలో పాల్గొన్న కేటీఆర్
- యువశక్తిని తక్కువ అంచనా వేయొద్దని హెచ్చరిక

2

దేశ రాజధాని ఢిల్లీలో కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.

## ఢిల్లీలో మమతా రాజకీయ కదలికలు

- జూలై 27 నిరసనలో పాల్గొంటానని ప్రకటన
- లోక్‌సభలో సౌగతా రాయ్‌కు కొత్త బాధ్యత
- ప్రతిపక్ష నేతలతో భేటీలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి

**కోల్‌కతా, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ జాతీయ రాజకీయాల్లో మరోసారి చురుకైన పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. పోటీ పరీక్షల్లో సంస్కరణలు కోరుతూ యువత చేపట్టిన ఉద్యమానికి మద్దతు తెలుపుతూ, జూలై 27న ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొంటానని వెల్లడించారు. ఇదే సందర్భంగా లోక్‌సభలో తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడిగా సీనియర్ నేత సౌగతా రాయ్‌ను నియమిస్తున్నట్లు మమతా ప్రకటించారు. శతాబ్ది రాయ్ స్థానంలో సౌగతా రాయ్ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. మిగతా 2 లో..



## విశాఖ ఉక్కులో మరో విషాదం




- కోక్ ఓవెన్ విభాగంలో ప్రమాదంలో కార్మికుడు మృతి
- భారీ ఐరన్ బార్ పడటంతో ఘటన
- భద్రతా లోపాలపై కార్మిక సంఘాల ఆందోళన

2



2

## రాజకీయాల్లో విలువలు ఉండాలి: చంద్రబాబు

## ఢిల్లీలో మమతా రాజకీయ కదలికలు

మొదటిపేజీ తరువాయి

ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్ ఎన్నికల అనంతరం తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన పలువురు ఎంపీలు పార్టీని వీడిన నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి. శతాబ్ది రాయ్‌తో పాటు పలువురు ఎంపీలు నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మూడు రోజుల క్రితం కోల్‌కతాలో జరిగిన తృణమూల్ కాంగ్రెస్ అమరవీరుల దినోత్సవ సభలోనే తాను త్వరలో ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొంటానని మమతా బెనర్జీ ప్రకటించారు. తాజాగా ఆ కార్యక్రమానికి జూలై 27 తేదీని ఖరారు చేసినట్లు తెలిపారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా మమతా బెనర్జీ నిరసన కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారా అనే అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనాయకత్వంతో భేటీ జరిగే అవకాశాలపై ఆసక్తి వ్యక్తమవుతోంది. జాతీయ రాజకీయ పరిణామాల నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ పర్యటనలో ఆమె చేపట్టే రాజకీయ కార్యక్రమాలు, ఇతర ప్రతిపక్ష పార్టీలతో జరిగే చర్చలు దేశ రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతాయన్న దానిపై రాజకీయ వర్గాలు దృష్టి సారించాయి.

## యువతే దేశ భవిష్యత్తు: కేటీఆర్

**హైదరాబాద్, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై విద్యార్థులకు మద్దతు ప్రకటించారు. తన పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకుని నల్లచొక్కా ధరించి నిరసనలో పాల్గొన్న ఆయన, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అని స్పష్టం చేశారు. నేటి తరం ఆలోచనలు, అభిప్రాయాలు, పోరాట స్ఫూర్తిని ఎవరూ తక్కువ అంచనా వేయకూడదన్నారు. జెన్‌జెడ్ తరం సామాజిక మాధ్యమాల ద్వారా తమ స్వరాన్ని దేశవ్యాప్తంగా వినిపిస్తోందని, ప్రజాస్వామ్యంలో యువత అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు. నేపాల్‌లో యువత ఉద్యమాల ప్రభావంతో ప్రభుత్వంలో మార్పులు చోటుచేసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, యువశక్తిని నిర్లక్ష్యం చేయడం ఏ ప్రభుత్వానికైనా మంచిది కాదని వ్యాఖ్యానించారు. సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన దీక్షకు ప్రధాన స్రవంతి మీడియా తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని కేటీఆర్ ఆరోపించారు. అయినప్పటికీ విద్యార్థులు సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని తమ సమస్యలను దేశ ప్రజలకు తెలియజేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు ప్రతి పౌరుడి హక్కు అని, వాటిని అణచివేయడం కంటే ప్రజల అభిప్రాయాలను వినడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు.

## విశాఖ ఉక్కులో మరో విషాదం

**విశాఖపట్నం, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో మరోసారి భద్రతా లోపాలు వెలుగుచూశాయి. ప్లాంట్‌లోని కోక్ ఓవెన్ విభాగంలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో కాంట్రాక్ట్ కార్మికుడు అనంత బార్వే మృతి చెందాడు. విధులు నిర్వహిస్తున్న సమయంలో భారీ ఐరన్ బార్ ఆయనపై పడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై సమాచారం అందుకున్న స్టీల్ ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, భద్రతా నిబంధనల అమలు, యంత్రాల నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. నెల రోజుల క్రితం ఇదే ఉక్కు కర్మాగారంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో పదిమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటన మరువకముందే మరో ప్రమాదం జరగడం కార్మికుల్లో ఆందోళనకు గురిచేసింది. ఆ ప్రమాదంలో హాట్ మెటల్ ఒక్కసారిగా విరుచుకుపడటంతో తీవ్ర అగ్నిప్రమాదం సంభవించి పలువురు కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే.

## పాఠశాల అల్పాహార పథకానికి సీఎస్ఆర్ నిధులు

**హైదరాబాద్, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అల్పాహార పథకానికి దివీస్ లేబొరేటరీస్, అరబిందో ఫార్మా సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల కింద రూ.22.18 కోట్ల విరాళాన్ని అందించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎంసీఆర్ మానవ వనరుల అభివృద్ధి సంస్థలోని బోధి పెవిలియన్‌లో జరిగిన కార్యక్రమంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్‌కు ఈ నిధులకు సంబంధించిన చెక్కులను అందజేశారు. దివీస్ లేబొరేటరీస్ సంస్థ రూ.12.18 కోట్ల చెక్కును, అరబిందో ఫార్మా సంస్థ రూ.10 కోట్ల చెక్కును హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేందుకు ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక బాధ్యతలో భాగంగా ముందుకు వచ్చిన ఇరు సంస్థలను ముఖ్యమంత్రి అభినందించారు. హరే కృష్ణ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కేంద్రీకృత వంటశాలల పరిసర ప్రాంతాల రైతులకు కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. వంటశాలలకు అవసరమైన కూరగాయలు, బియ్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసే విధానాన్ని ప్రోత్సహించాలని భావిస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల రైతులకు మెరుగైన ఆదాయం లభించడంతో పాటు సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి పంటల మార్పిడి విధానాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ చర్యల ద్వారా వ్యవసాయ వ్యయాలు తగ్గి రైతుల ఆదాయం పెరగడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించే అవకాశం కలుగుతుందని వివరించారు.

## రాజకీయాల్లో విలువలు ఉండాలి: చంద్రబాబు

**రంపచోడవరం, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

పోలవరం జిల్లా రంపచోడవరంలో నిర్వహించిన మెగా పేరెంట్–టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలు, విద్య, సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి అంశాలపై ఆయన మాట్లాడారు. తల్లిని, సొంత చెల్లిని గౌరవించని వారు సమాజానికి మేలు చేయలేరని, అలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటానికి అనర్హులని వ్యాఖ్యానించారు. కనీస విలువలు లేని వారు రాజకీయాల్లో కొనసాగడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అరాచకాలు జరిగాయని ముఖ్యమంత్రి ఆరోపించారు. రంపచోడవరం నియోజకవర్గంలో దళిత డ్రైవర్ హత్య ఘటనను ప్రస్తావిస్తూ, అలాంటి ఘటనలను ప్రజలు మరవకూడదన్నారు. మంచి పనులను ప్రోత్సహించి, చెడును నిలదీసినప్పుడే సమాజంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే, కొందరు బురదజల్లే రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మెగా డీఎస్సీ నియామకాలపై విమర్శలు చేయడం ద్వారా కొత్తగా నియమితులైన ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు.

# భారత్ అభివృద్ధిలో భాగస్వాములు కండి

**బుఖారెస్ట్ (రొమేనియా), జూలై 24 (నవ జ్యోతి ప్రతినిధి):**

ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించాల్సిన అవసరాన్ని రాష్ట్రపతి ప్రస్తావించారు. సమావేశంలో ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, "వికసిత్ భారత్–2047" లక్ష్యంతో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. స్వాతంత్ర్య శతాబ్ది నాటికి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ఈ దార్శనిక లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రయాణం ప్రపంచ దేశాలకు, ముఖ్యంగా భాగస్వామ్య దేశాలకు పెట్టుబడులు, వ్యాపార విస్తరణ, సాంకేతిక సహకారానికి విస్తృత అవకాశాలను కల్పిస్తుందని వివరించారు. భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలు, తయారీ రంగం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణల ఆధారిత పరిశ్రమలు అంతర్జాతీయ పెట్టుబడిదారులకు విశేష అవకాశాలు అందిస్తున్నాయని రాష్ట్రపతి తెలిపారు. రొమేనియా సంస్థలు భారత అభివృద్ధి గాథలో చురుకుగా భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఇరు దేశాల పరిశ్రమలు పరస్పర సహకారంతో కొత్త రంగాల్లో భాగస్వామ్యాలను ఏర్పరచుకుంటే ఆర్థికాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. భారత్, రొమేనియా మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు పరస్పర విశ్వాసానికి నిదర్శనమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ బలమైన సంబంధాలను ఆధారంగా చేసుకుని వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ఆవిష్కరణలు, విద్య, పరిశ్రమల రంగాల్లో మరింత విస్తృత సహకారాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు దేశాల ప్రభుత్వాలు, పారిశ్రామిక రంగాలు కలిసి పనిచేస్తే పరస్పర ప్రయోజనాలను మరింతగా విస్తరించవచ్చని అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా సుస్థిర అభివృద్ధిని సాధించడంలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. పారదర్శక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం, వేగవంతమైన ఆర్థిక సంస్కరణలతో భారత్ ప్రపంచ పెట్టుబడిదారులకు విశ్వసనీయ గమ్యస్థానంగా ఎదుగుతోందని వివరించారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ రొమేనియా పరిశ్రమలు భారతదేశంలో తమ పెట్టుబడులను విస్తరించాలని కోరారు. భారత్–రొమేనియా వ్యాపార వేదిక సమావేశం ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారానికి కొత్త దిశను చూపుతుందని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు.

# నకిలీ సంతకాలతో ప్రభుత్వ పథకాల మోసం

మొదటిపేజీ తరువాయి

అతని కుమారుడు, సిద్ధారామేశ్వరనగర్‌కు చెందిన మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. డాక్టర్ చందరి సంతోష్ 2024 నవంబర్ నుంచి కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆర్ఎంఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల తహసీల్దార్ కార్యాలయానికి కల్యాణలక్ష్మి పథకం కింద ఒకేసారి 12 దరఖాస్తులు చేరాయి. వాటిని పరిశీలిస్తున్న సిబ్బంది కొన్ని ధ్రువపత్రాలపై ఉన్న గెజిటెడ్ సంతకాల్లో వ్యత్యాసాన్ని గుర్తించి అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత వైద్యాధికారిని సంప్రదించి క్రాస్‌చెక్ చేయగా, ఆ సంతకాలు తనవి కావని, అధికారిక రబ్బర్ ముద్రను కూడా తాను ఎవరికి ఉపయోగించేందుకు అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. దీంతో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలు దర్యాప్తు ప్రారంభించాయి. ప్రాథమిక విచారణలో భిక్కనూరు మండలంలోని ఓ ఇంటర్నెట్ సేవా కేంద్రం ద్వారా నకిలీ ధ్రువపత్రాలు సిద్ధం చేసినట్లు పోలీసులు గుర్తించారు. దరఖాస్తుదారుల వద్ద రహస్య విచారణ నిర్వహించిన అనంతరం ఇంటర్నెట్ కేంద్ర నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతని కుమారుడిని, అలాగే సిద్ధారామేశ్వర నగర్‌కు చెందిన మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి కంప్యూటర్, హార్డ్‌డిస్క్, బ్లూ ఇంక్ పెన్నులు, రబ్బర్ ముద్రలు, పలు ధ్రువపత్రాలను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో భాగీరథిపల్లి, ఇస్సన్నపల్లి, రామేశ్వర్‌పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారుల పేర్లతో మొత్తం 12 దరఖాస్తులు సిద్ధం చేసినట్లు గుర్తించారు. వయస్సు ధ్రువీకరణ, తొలి వివాహ ధ్రువీకరణ వంటి పత్రాలపై నకిలీ గెజిటెడ్ సంతకాలు చేసి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అధికారిక రబ్బర్ ముద్రలు ఎక్కడ తయారయ్యాయి, వాటిని ఎవరు అందించారు, ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లేదా ఇతర వ్యక్తుల ప్రమేయం ఉందా, గతంలో కూడా ఇదే తరహాలో దరఖాస్తులు సమర్పించారా అనే కోణాల్లో పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాల్లోని సమాచారాన్ని విశ్లేషిస్తూ మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. అవసరమైతే ఫోరెన్సిక్ పరీక్షలు కూడా నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అరెస్టైన నిందితులు మరెంతమందికి ఇలాంటి నకిలీ ధ్రువపత్రాలు సిద్ధం చేశారనే వివరాలను కూడా పోలీసులు సేకరిస్తున్నారు. ఇతర ఇంటర్నెట్ కేంద్రాలకు ఈ వ్యవహారంతో ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే అంశంపై కూడా విచారణ కొనసాగుతుండటంతో మరికొంతమందిపై చర్యలు ఉండే అవకాశముందని సమాచారం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదల కోసం రూపొందించినవని, నకిలీ పత్రాలతో ప్రభుత్వ నిధులను దోచుకునే ప్రయత్నాలు తీవ్రమైన నేరమని అధికారులు హెచ్చరిస్తున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల కోసం ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలోనే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. పథకం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులను నమ్మవద్దని, తమ వ్యక్తిగత ధ్రువపత్రాలు, ఆధార్, ఇతర కీలక పత్రాలను అనవసరంగా ఎవరికీ ఇవ్వవద్దని సూచిస్తున్నారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు తెలిసినా వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, ప్రజల అప్రమత్తతతోనే ఇలాంటి మోసాలను పూర్తిగా అరికట్టడం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు

**హైదరాబాద్, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

విద్యా సంస్థల ప్రాంగణాల్లో మాదక ద్రవ్యాలకు సంబంధించిన ఏ ఘటన జరిగినా ఆయా యాజమాన్యాలు కూడా బాధ్యత వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీల పనితీరుపై ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలను మరింత కఠినతరం చేయడంతో పాటు అవసరమైతే ప్రత్యేక చట్టం రూపొందించే అంశాన్ని అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యా సంస్థల ప్రాంగణాల వెలుపల జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించి వెంటనే సమాచారం అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేలా ప్రతి విద్యా సంస్థలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మాదక ద్రవ్యాల నిరోధంలో విద్యా సంస్థలకు అధికారాలతో పాటు స్పష్టమైన బాధ్యతలను కూడా అప్పగించాలని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా అందించేందుకు ప్రతి విద్యా సంస్థలో టోల్‌ఫ్రీ నంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే స్పందించే వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. డ్రగ్స్ కార్యకలాపాలను గుర్తించడం, వినియోగిస్తున్న వారిని వ్యసనం నుంచి బయటపడేయడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడం అనే మూడు దశల్లో సమర్థవంతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తొలిసారి పట్టుబడిన వారిని వ్యసన విముక్తి కేంద్రాలకు పంపించి కౌన్సెలింగ్ అందించడంతో పాటు, పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు విధించే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు.

## సాంకేతిక రంగంలో కర్ణాటకకు గ్లోబల్ గుర్తింపు

మొదటిపేజీ తరువాయి

ప్రజల ప్రతిభకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇంజినీర్లు, పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు, నవ్య సంస్థలు కలిసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సాంకేతిక వాతావరణాన్ని నిర్మించాయని, రాష్ట్ర అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ఈ సందర్భంగా బెంగళూరులోని ఎన్‌జీఈఎఫ్ ప్రాంగణంలో మ్యూజియం ఆఫ్ ఇన్నోవేషన్, స్టార్టప్స్ అండ్ టెక్నాలజీతో పాటు ఇన్నోవర్స్ ఫౌండేషన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ రెండు సంస్థలు డీప్‌టెక్ రంగానికి మరింత బలం చేకూర్చనున్నాయని తెలిపారు. పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధి, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ఇవి కీలక వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు ప్రపంచ స్థాయి సాంకేతికతను అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ఈ సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తాయని వివరించారు. సాంకేతికత ప్రపంచ జీవన విధానాన్ని వేగంగా మారుస్తున్న నేపథ్యంలో కర్ణాటక బాధ్యతాయుతమైన, సమ్మిళిత, వినూత్న అభివృద్ధికి నాయకత్వం వహించేందుకు కట్టుబడి ఉందని డి.కె. శివకుమార్ తెలిపారు. ప్రభుత్వ రంగం ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు విశ్వవిద్యాలయం, ఏఐ హబ్, బ్రెయిన్జ్, బెంగళూరు రోబోటిక్స్ అండ్ ఏఐ ఇన్నోవేషన్ జోన్, ఇన్నోవర్స్ ద్వారా అధిక సామర్థ్యం కలిగిన స్టార్టప్‌లకు ప్రోత్సాహం, సుస్థిర డేటా సెంటర్ విధానం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాన్ని అత్యాధునిక సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సాంకేతిక రంగ అభివృద్ధి కేవలం బెంగళూరుకే పరిమితం కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు సాంకేతిక ఆధారిత పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

## మంత్రి రాజీనామాపై రాహుల్ పట్టుబాటు

**న్యూఢిల్లీ, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు లోక్‌సభలో ఎలాంటి చర్చలకు అంగీకరించబోమని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం స్పష్టం చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించిన తర్వాతే తదుపరి చర్చలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, పేపర్ లీకేజీల అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సభలో ప్రకటించారు. పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కఠిన చట్టాలు తీసుకొస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే హామీ ఇచ్చారని పేర్కొంటూ, చర్చకు సహకరించాలని విపక్షాలను కోరారు. ఆ తర్వాత పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, తన మైక్‌ను లాగేసుకున్నారని ఆరోపించారు. విద్యార్థుల తరఫున విపక్షాలు మూడు ప్రధాన డిమాండ్లు చేస్తున్నాయని చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నిరసన తెలిపిన విద్యార్థులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ప్రధానమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవిలో కొనసాగుతున్నంత వరకు ఎలాంటి చర్చల్లో పాల్గొనబోమని రాహుల్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి నీట్–యూజీ పరీక్ష పత్రాల లీకేజీ అంశం పార్లమెంట్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పేపర్ లీక్‌లను నిరోధించేందుకు ఇప్పటికే కొత్త చట్టాన్ని తీసుకొచ్చామని ప్రభుత్వం చెబుతుండగా, సంబంధిత మంత్రి రాజీనామా చేయాల్సిందేనని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ అంశంపై ప్రభుత్వం, విపక్షాల మధ్య భిన్నాభిప్రాయాలు కొనసాగుతుండటంతో పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన నెలకొంది. పేపర్ లీకేజీ వ్యవహారంపై చర్చలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్నది ప్రభుత్వ తదుపరి నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# బీఆర్ఎస్‌పై మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు

**హైదరాబాద్, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం బీఆర్ఎస్, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థుల సమస్యల పేరుతో బీఆర్ఎస్ చేపడుతున్న నిరసనలను ప్రశ్నిస్తూ, గతంలో ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన చరిత్ర ఆ పార్టీదేనని ఆరోపించారు. ప్రస్తుతం ధర్నా చేసే నైతిక హక్కు కేటీఆర్‌కు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. ధర్నా చౌక్‌లో కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై నిజమైన చిత్తశుద్ధితో పోరాడాలంటే గత పాలనలో జరిగిన పరిణామాలకు సమాధానం చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ వయస్సులో కూడా విద్యార్థుల పక్షాన పోరాడుతున్నారని, అయితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం ప్రజా ఉద్యమాలకు దూరంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి విద్యార్థులకు మద్దతు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కొడంగల్‌లో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మరణాలకు సంబంధించిన గ్లోబరీనా సంస్థ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, ఆ ఘటనపై పూర్తి నివేదికను బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు వెల్లడించలేదని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే సంస్థ పేరు మార్చుకుని ఇప్పటికీ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతోందని విమర్శించారు. ఈ వ్యవహారంలో కేటీఆర్ పాత్రపై అనుమానాలు ఉన్నాయని ఆరోపిస్తూ, దీనిపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో పరీక్షల ప్రశ్నాపత్రాల లీకులు వరుసగా జరిగాయని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గ్రూప్–1 వంటి కీలక పరీక్షల్లో కూడా లీకేజీలు చోటుచేసుకున్నాయని, నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని పేర్కొన్నారు.

## నూతన ఎస్సై అనిల్ కుమార్‌కు
# యువజన కాంగ్రెస్ శాలువాతో సన్మానం

- **శాంతిభద్రతలు, యువత బాధ్యత, రోడ్డు భద్రతపై అభిప్రాయాల వెల్లడి...**



భిక్కనూరు మండలానికి నూతనంగా నియమితులైన ఎస్సై అనిల్ కుమార్‌ను భిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, యువత సామాజిక బాధ్యత, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు చేపట్టాల్సిన అవగాహన కార్యక్రమాలపై పరస్పరం చర్చించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి యువత తరఫున పూర్తి సహకారం అందిస్తామని యువజన కాంగ్రెస్ నాయకులు తెలిపారు. యువతలో సామాజిక బాధ్యత పెంపొందించి, చట్టాల పట్ల గౌరవం కల్పించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యంగా యువత చట్టాలను గౌరవిస్తూ బాధ్యతా యుతంగా వ్యవహరిస్తే నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాలను కూడా గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జీవన్, యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను, అశోక్, తిరుపతి, కిరణ్, ప్రదీప్, బాబు, సోహెల్, స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా షబ్బీర్ అలీ

- **మృతురాలి కుటుంబానికి రూ.50 వేల సాయం.. ఆసుపత్రి బిల్లు మాఫీకి స్వయంగా చొరవ...**

**కామారెడ్డి, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**



తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. గుండె సంబంధిత వ్యాధితో హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కామారెడ్డికి చెందిన నూర్ జహాన్ షేక్ కుటుంబానికి అండగా నిలిచారు. చికిత్సకు సంబంధించిన మొత్తం బిల్లు రూ.3.11 లక్షలు కాగా, కుటుంబ సభ్యులు ఇప్పటికే రూ.1.80 లక్షలు చెల్లించారు. మిగిలిన బకాయిని చెల్లిస్తేనే మృతదేహాన్ని అప్పగిస్తామని ఆసుపత్రి యాజమాన్యం చెప్పడంతో గురువారం రాత్రి సమద్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులు షబ్బీర్ అలీని కలిసి తమ సమస్యను వివరించారు. విషయం తెలుసుకున్న షబ్బీర్ అలీ వెంటనే కేర్ ఆసుపత్రి సీఈఓ శశికాంత్‌కు ఫోన్ చేసి మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, మిగిలిన బిల్లును పూర్తిగా మాఫీ చేయాలని లేదా సాధ్యమైనంత మేర రాయితీ కల్పించాలని కోరారు. అలాగే మృతురాలి కుటుంబానికి తన వ్యక్తిగత సహాయంగా రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా తన సిబ్బందిని ఆసుపత్రికి పంపించి యాజమాన్యంతో సమన్వయం చేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్ధరాత్రి వేళలోనే స్పందించి అండగా నిలిచిన షబ్బీర్ అలీకి మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఆదుకునే నాయకుడిగా ఆయన మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న తోట అర్చన, ఏలే మల్లికార్జున్

- **లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు...**

**పిట్లం/ కామారెడ్డి జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**




పిట్లం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సతీమణి తోట అర్చన, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ గృహ లబ్ధిదారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో ప్లాట్ రిజిస్ట్రేషన్.. ముగ్గురి అరెస్ట్

- **200 గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో పోలీసుల చర్య...**

**కామారెడ్డి, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**



కామారెడ్డి పట్టణం దేవునిపల్లి కి చెందిన వెంకటయ్య పేరుపై ఉన్న 200 గజాల ప్లాట్‌ను నకిలీ పత్రాలతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన ముగ్గురిని దేవునిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వెంకటయ్య గ్రామంలో లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కుట్ర పన్నాడు. తన మామ సంగారెడ్డిని వెంకటయ్యగా చూపించి, తన భార్య సునీత రెడ్డి పేరుపై ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేయించినట్లు విచారణలో తేలింది. బాధితురాలు శాంతా ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులు శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి, సునీత రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు వివరాలను డీఎస్పీ మధుసూదన్ వెల్లడించారు. కార్యక్రమంలో సిఐ శ్రీధర్, ఎస్సై రంజిత్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపాలిటీలో అవినీతిపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తాం

- **బీజేపీ కౌన్సిలర్లు**
- **కాంగ్రెస్–బీఆర్ఎస్ కుమ్మక్కుతో మున్సిపల్ పాలన దెబ్బతింది.. తాయ్ బజార్ వసూళ్లు, బిల్లుల చెల్లింపులపై ఆరోపణలు...**

**కామారెడ్డి, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**



కామారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపిస్తూ బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామారెడ్డిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై అధికార పదవులను పంచుకున్నాయని ఆరోపించారు. ఒక పార్టీకి చైర్‌పర్సన్, మరో పార్టీకి వైస్ చైర్‌పర్సన్, కో–ఆప్షన్ సభ్యుల పదవులు కేటాయించుకున్నారని విమర్శించారు. ఈ అంతర్గత విభేదాల వల్లే ఇటీవల మున్సిపల్ సమావేశం వాయిదా పడిందని, అందుకు బీజేపీ కారణం కాదని స్పష్టం చేశారు. "అభివృద్ధికి బీజేపీ అడ్డంకి కాదు.. దొంగ బిల్లులకే బీజేపీ అడ్డంకి" అని పేర్కొన్నారు. గత ఎజెండాలో అవినీతికి అవకాశం కల్పించే అంశాలు ఉన్నాయని, గతంలో ఆమోదం పొందని బిల్లులను మళ్లీ ఎజెండాలో చేర్చి ఆమోదింపజేయాలని ప్రయత్నించారని ఆరోపించారు. మహిళా చైర్‌పర్సన్‌ను గౌరవంగా సంబోధించాలని సూచిస్తూ, "చైర్మన్ సార్ కాదు.. చైర్‌పర్సన్ మేడమే ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. ప్రజల నుంచి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఇవ్వవద్దని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశ్రయిస్తే న్యాయం చేస్తామని తెలిపారు. గడువు ముగిసినా తాయ్ బజార్ పేరిట నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ వాటిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ సిబ్బందికి కొనుగోలు చేసిన పనిముట్లలో సుమారు రూ.8 లక్షల మేర అక్రమాలు జరిగాయని, టెండర్లు లేకుండానే కొనుగోళ్లు చేపట్టారని ఆరోపించారు. మోటార్లు, చెత్త బండ్లు, చెత్త ట్రాక్టర్లు పాడై ఉన్నా మరమ్మతులు చేపట్టడం లేదని, అభివృద్ధి పనుల కంటే బిల్లుల చెల్లింపులు, వసూళ్లపైనే అధికారులు దృష్టి సారిస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ బిల్లుల చెల్లింపుల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవినీతిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు బీజేపీ కౌన్సిలర్లు తెలిపారు.

## నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా భిక్కనూరులో విద్యాసంస్థల బంద్

### యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్రశాంతంగా కొనసాగిన ఆందోళన...




**భిక్కనూరు, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా విద్యార్థి సంఘాల పిలుపుమేరకు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శుక్రవారం భిక్కనూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల బంద్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చేపట్టిన ఈ బంద్‌కు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కూడా స్వచ్ఛందంగా సహకరించాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బంద్ ప్రశాంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, నాయకులు తిరుపతి, చిరంజీవితో పాటు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెల్ల సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు




**భిక్కనూరు, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి)**

భిక్కనూరు మండలం భాగీరథిపల్లి కి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ పల్లెల్ల సంతోష్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పల్లెల్ల సంతోష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పల్లెల్ల సంతోష్ ప్రజలకు అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## మేడ్చల్ పట్టణ ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన కౌడే మహేష్ కురుమ

**మేడ్చల్, జులై 24(నవజ్యోతి ప్రతినిధి )**



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మేడ్చల్ పట్టణ ప్రజలందరికీ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఘనంగా తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తొలకరి జల్లులతో పలకరించే తొలి ఏకాదశి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలను, సిరులను నింపాలని ఆకాంక్షించారు. రైతన్నలు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని, పట్టణ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని మేడ్చల్ పట్టణంలోని వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి మరియు ప్రజలందరికీ ఆయన ప్రత్యేకంగా తొలి ఏకాదశి శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు.

## భవ్య టాలెంట్ స్కూల్ లో ఉచిత నేత్ర , దంత వైద్య శిబిరానికి విశేష స్పందన...!



**శేరిలింగంపల్లి: జూలై 24 : (ప్రజా లక్ష్యం ప్రతినిధి)**

మియాపూర్‌లోని అల్విన్ కాలనీలో ఉన్న భవ్య టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో, ఎలైట్ ఐ హాస్పిటల్ , విజయ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్స్, మదీనగూడ సంయుక్త సహకారంతో శుక్రవారం శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉచిత నేత్ర మరియు దంత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 200 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత నేత్ర, దంత పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎన్. ఎస్. రావు, ప్రధానోపాధ్యాయురాలు పుష్ప సరిత, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎన్. ఎస్. రావు మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులో కూడా నిర్వహించేందుకు భవ్య టాలెంట్ స్కూల్ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# జై శ్రీరామ్ నగర్ కు కొత్త దారి.. సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద నిధులతో రోడ్డు పనులకు శ్రీకారం..నాణ్యతపై ప్రత్యేక దృష్టి
- రోడ్డు నిర్మాణంలో నాణ్యతే విజయం..పనులను పరిశీలించిన వారాల వినోద్



**కుత్బుల్లాపూర్, జూలై 24: (నవజ్యోతి ప్రతినిధి)**

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వారాల వినోద్ అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మంజూరు చేయించిన నిధులతో సాయిబాబా నగర్ 292వ డివిజన్ పరిధిలోని జై శ్రీరామ్ నగర్ రోడ్ నెం.9లో ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో ఉపయోగిస్తున్న మెటీరియల్, నిర్మాణ విధానం, రోడ్డు మందం, క్యూరింగ్ వంటి అంశాలపై అధికారులతో చర్చించిన వారాల వినోద్, ప్రభుత్వ నిధులతో చేపట్టే ప్రతి పని ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేదా నాణ్యత లోపం చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని, పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ పరిశీలనలో రాజ్‌కుమార్ ముదిరాజ్, జై శ్రీరామ్ నగర్ అధ్యక్షుడు వేణు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, రాసయ్య, శివాజీ, బంగారయ్య, బాలకృష్ణ, సింహాద్రి, రమేష్, సంజయ్, రాహుల్, కిషోర్ ముదిరాజ్, గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మైత్రి నగర్ అభివృద్ధి దిశగా తొలి అడుగు

- కొత్త కమిటీతో కొత్త ఆశలు..అభివృద్ధికి ఎమ్మెల్యే హామీ
- ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం:ఎమ్మెల్యే కేపీ



**కుత్బుల్లాపూర్, జూలై 24: (నవజ్యోతి ప్రతినిధి)**

మైత్రి నగర్ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో పూర్తి సహకారం అందిస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద హామీ ఇచ్చారు. మైత్రి నగర్ నూతన కమిటీ సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల వేగవంతం, ప్రజలకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటు వంటి అంశాలపై కమిటీ సభ్యులు ఎమ్మెల్యేతో చర్చించారు. సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ దశలవారీగా అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, కాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలతో సమన్వయం పెంచుకుని కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైత్రి నగర్ అధ్యక్షుడు గట్టు అశోక్, జనరల్ సెక్రటరీ కృష్ణ, ట్రెజరర్ ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, హరి నాయుడు, అడ్వైజర్లు లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాల సేకరణను పరిశీలించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్



**కాప్రా, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి) :**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ పరిశీలించారు. కాప్రా 14వ డివిజన్ పరిధిలోని బూత్ నంబర్లు 05, 08 వద్ద నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల సేకరణను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రతి అర్హుడైన ఓటరికి ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేసి, గడువులోగా ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు కోబారి నోరి నాగసాషు, బీఎల్ఓ శ్రీమతి ప్రమీల, కుమార్, బీఎల్ఏలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని విట్టల్ నాయక్ పిలుపునిచ్చారు.

# ప్రపంచ క్యాడెట్ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌కు భిక్కనూరు విద్యార్థిని ఎంపిక

- ఇటలీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించనున్న రిష్వితతో పాటు మరో ఇద్దరు యువ సెయిలర్లు....

**భిక్కనూరు, కామారెడ్డి జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన రిష్విత 2026 అంతర్జాతీయ క్యాడెట్ ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. జూలై 30 నుంచి ఆగస్టు 7 వరకు ఇటలీలోని టోర్బోలే సుల్ గార్డాలో జరిగే ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో ఆమె భారత జట్టు తరఫున పోటీ పడనుంది. భిక్కనూరుకు చెందిన శ్రీకాంత్ గౌడ్ కుమార్తె రిష్విత ప్రస్తుతం కామారెడ్డిలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఆమెతో పాటు హనుమంతు వాద్య, కౌనిక్ వర్ధన్ దేవరాజు కూడా భారత జట్టుకు ఎంపికయ్యారు. ది యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఈ ముగ్గురు యువ సెయిలర్లు అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. రిష్విత ఎంపికలో ది యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, షైక్ సుహైమ్, కార్తికేయన్, శ్రీనివాస్ గౌడ్ అందించిన సహకారం కీలకమని నిర్వాహకులు తెలిపారు. భిక్కనూరు విద్యార్థిని ప్రపంచ స్థాయి




పోటీలకు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని పలువురు అభినందనలు తెలియజేస్తూ, రిష్వితతో పాటు హనుమంతు వాద్య, కౌనిక్ వర్ధన్ దేవరాజు అంతర్జాతీయ వేదికపై అత్యుత్తమ ప్రతిభ కనబర్చి భారతదేశానికి, తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ శ్రేణులు

- ప్రధాని నివాస ముట్టడిని నిరసిస్తూ భిక్కనూరులో ఆందోళన

**భిక్కనూర్, జూలై 23 (నవజ్యోతి ప్రతినిధి):**

ప్రధానమంత్రి నివాసాన్ని కాంగ్రెస్ శ్రేణులు ముట్టడించడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ భిక్కనూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు అడ్డుకునేందుకు



ప్రయత్నించినప్పటికీ బీజేపీ కార్యకర్తలు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ, పార్లమెంట్ సమావేశాల సమయంలో దేశ ప్రయోజనాలకు సంబంధించిన బిల్లుల ఆమోదాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. నీట్ పరీక్ష అంశాన్ని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. ఆర్టికల్ 370 పునరుద్ధరణ, ఆర్ఎస్ఎస్‌పై నిషేధం వంటి అంశాలను ప్రస్తావిస్తూ దేశంలో అశాంతి సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఇలాంటి కుట్రలకు బీజేపీ భయపడదని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలహీనపరచాలనే ప్రయత్నాలు ఫలించవని పేర్కొన్నారు. కార్యక్రమంలో

# విద్యార్థుల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు మానుకోవాలి

- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు
- రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని నంది వేణు డిమాండ్...

**కామారెడ్డి, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు డిమాండ్ చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన "ఫీజుల బకాయిలు– బీజేపీ లడాయి" సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నంది వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.12 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజులు చెల్లించకపోవడంతో పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు అప్పులు చేసి, బంగారం కుదువపెట్టి చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. విద్యార్థులపై నిజమైన



చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి, సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యం ముసుగులో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని, రైతులు, విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ డ్రామాలకు పాల్పడుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భారతీయ జనతా పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నంది వేణు స్పష్టం చేశారు.

# స్టార్ హాస్పిటల్‌లో ఉద్రిక్తత.. మృతుడి బంధువుల ఆందోళన

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపణలు..
- ఆస్పత్రి ఎదుట ధర్నా.. భారీగా పోలీసు బందోబస్తు

**సంగారెడ్డి, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

సంగారెడ్డి పట్టణంలోని స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పుల్యానాయక్ అనే వ్యక్తి మృతి చెందడంతో శుక్రవారం ఆస్పత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మృతుడికి సరైన సమయంలో సరైన వైద్యం అందించకపోవడం, వైద్యుల నిర్లక్ష్యమే ఆయన మృతికి కారణమని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున ఆస్పత్రి ఎదుటకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఆస్పత్రి ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి నినాదాలు చేస్తూ తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతుడి బంధువుల కథనం ప్రకారం, పుల్యానాయక్ అనారోగ్యంతో స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమయంలో పరిస్థితి విషమించినప్పటికీ వైద్యులు సకాలంలో స్పందించలేదని వారు ఆరోపిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా సరైన వైద్యం అందించకపోవడంతోనే ఆయన ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వైద్యులు, ఆస్పత్రి




యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆస్పత్రి ఎదుట జరిగిన నిరసనలో పాల్గొన్న బంధువులు, స్థానికులు బాధ్యులపై కేసు నమోదు చేయాలని, మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమకు స్పష్టమైన సమాధానం లభించే వరకు ఆందోళన విరమించబోమని హెచ్చరించారు. దీంతో ఆస్పత్రి పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రోగులు, వారి సహాయకులు కూడా ఆందోళనతో పరిస్థితిని గమనించారు. సమాచారం అందుకున్న సంగారెడ్డి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఆస్పత్రి వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బంధువులతో మాట్లాడి పరిస్థితిని శాంతింపజేయడానికి ప్రయత్నించారు.

**జిల్లా వైద్యధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల అని విమర్శలు**

ఇటీవల సంగారెడ్డి పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల పనితీరుపై పర్యవేక్షణ, తనిఖీలు సక్రమంగా లేకపోవడం వల్లే ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో స్టార్ హాస్పిటల్ ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రుల పనితీరుపై సంబంధిత అధికారులు కఠిన పర్యవేక్షణ చేపట్టి, ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనపై జిల్లా వైద్యారోగ్య శాఖతో పాటు ఇతర సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# వీఆర్ కాలనీ డ్రైనేజీ పనుల మంజూరు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు

**కుషాయిగూడ, జూలై 24,(నవజ్యోతి ప్రతినిధి) :**

చర్లపల్లి డివిజన్ పరిధిలోని వీఆర్ కాలనీలో డ్రైనేజీ పనులు మంజూరు చేసినందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సైనిక్ పురిలోని ఆయన నివాసంలో కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సన్మానించి ఎన్నాళ్లుగానో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్‌లో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

## క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ



**మేడ్చల్, జూలై 24( నవజ్యోతి ప్రతినిధి)**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలు మేడ్చల్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**ప్రత్యక్ష పాల్టివ్ కేర్ సెంటర్‌లో వేడుకలు**

మేడ్చల్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో యంజాల్‌లోని ప్రత్యక్ష పాల్టివ్ కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రోగుల ఆరోగ్య పరిస్థితిని ఆప్యాయంగా అడిగి తెలుసుకుని, వారికి మనోధైర్యం కల్పించారు. తుడుం గణేష్ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడుతూ... కేటీఆర్ ప్రజలకు ఎల్లప్పుడూ చేరువైన నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు. ఐటీ రంగంలో అపూర్వ వృద్ధి నూతన పరిశ్రమల ప్రోత్సాహం పట్టణాభివృద్ధిలో ముద్ర యువతకు విస్తృత ఉపాధి అవకాశాల కల్పన వంటి రంగాల్లో కేటీఆర్ విశేష సేవలు అందించారని ప్రశంసించారు. ఆయన మరిన్ని సంవత్సరాలు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ జన్మదిన వేడుకల్లో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్, మాజీ సర్పంచ్ బాబు యాదవ్, మాజీ వార్డు సభ్యుడు శశికుమార్, నాగరాజు ముదిరాజ్, నరేష్ కుమార్, బాలేష్ యాదవ్, నరసింహ తదితర బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కీసర డివిజన్‌లో 100 శాతం పూర్తైన ఎస్ఐఆర్ ప్రక్రియ



- **వంద శాతం సర్వే పూర్తి చేసిన బీఎల్ఓలకు ఘన సన్మానం**
- **కీసర డివిజన్–1 కాంగ్రెస్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి**

**కీసర, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి) :**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని కీసర సర్కిల్ డివిజన్–1 పరిధిలో అంకిరెడ్డిపల్లి, నర్సంపల్లి, యాద్గిరిపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. ఈ నాలుగు గ్రామాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తైనట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా సర్వేను వంద శాతం పూర్తి చేయడంలో కృషి చేసిన బీఎల్ఓలను కీసర డివిజన్–1 కాంగ్రెస్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం కీసర డివిజన్–1 కాంగ్రెస్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం అత్యంత ముఖ్యమని అన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రాత్రింబవళ్లు శ్రమించిన బీఎల్ఓల సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ వారిని ఘనంగా సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీలుగా నల్ల మధుసూదన్ రెడ్డి,ఎం. జంగయ్య యాదవ్, పిన్నింటి కృష్ణారెడ్డి, టి.లక్ష్మణ్ శర్మ వ్యవహరించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.వరకాంత్ రెడ్డి,ముద్దం మల్లేష్ యాదవ్,మచ్చని శ్రీశైలం యాదవ్, పోచబోయిన రాజు,వెంకట్ చారి,డి. జె.సాయి, సురేష్ గౌడ్,ఐలయ్య,సంతోష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్,కనుకుంట్ల మల్లేష్, అక్కపల్లి అర్జున్,నర్సింగ్ రావు, దయార్ శ్రీనివాస్,సూర్యనారాయణ రెడ్డి, సాయిచరణ్ గౌడ్,బాల్ నరసింహ,పుట్ట పెంటయ్య,దుర్గా గౌడ్,నీరుడి రాజు,ఎండి. బాబ్జాన్,చింత సత్యనారాయణ,కావలి గణేష్, యూత్ నాయకులు వరుణ్ ముదిరాజ్, వంశీ, వినోద్, వినయ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# దూలపల్లిలో దర్జా షెడ్...టౌన్ ప్లానింగ్ మౌనం!

- **భారీ నిర్మాణం.. అనుమతులు ఎక్కడ..?అధికారులు ఎక్కడ..?**
- **అక్రమ నిర్మాణాలకు కొంపల్లి సర్కిల్ అడ్డాగా మారుతోందా?**
- **అక్రమ షెడ్లపై చర్యలా..లేక మౌనమేనా?**

**కుత్బుల్లాపూర్, జూలై 24: (నవజ్యోతి ప్రతినిధి)**

పట్టణ ప్రణాళిక నిబంధనలను అమలు చేయాల్సిన అధికారుల కళ్ల ముందే భారీ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు కొంపల్లి సర్కిల్‌లో మరోసారి చర్చనీయాంశంగా మారాయి. దూలపల్లి చైనా బజార్‌లోని రెవాక్ సిస్టమ్స్ కంపెనీ (డోర్ నెం.16-939) పక్కన భారీ షెడ్ నిర్మాణం జరుగుతుండగా, దీనికి సంబంధించి అవసరమైన అనుమతులు ఉన్నాయా? లేకుండా పనులు సాగుతున్నాయా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. సాధారణ ప్రజలు చిన్న ఇంటి నిర్మాణానికి సైతం అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంటే, వందలాది గజాల్లో భారీ షెడ్ నిర్మాణం నిరాటంకంగా సాగడం ఎలా సాధ్యమైందనే ప్రశ్న తలెత్తుతోంది. ఇలాంటి నిర్మాణాలు సంబంధిత అధికారుల దృష్టికి రాకపోవడం ఆశ్చర్యకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమా...లేక పర్యవేక్షణలో వైఫల్యమా?**

అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే గుర్తించి అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం స్పందన కనిపించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అధికారులు ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉండడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు నిర్మాణదారులు నిబంధనలను పక్కనబెట్టి పనులు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



**నిబంధనలు సామాన్యులకేనా?**

అనుమతి లేకుండా నిర్మాణాలు జరిగితే ప్రభుత్వానికి రావాల్సిన ఫీజులు, అభివృద్ధి రుసుములు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా ఒక అక్రమ నిర్మాణాన్ని ఉపేక్షిస్తే అదే ఇతరులకు ప్రోత్సాహంగా మారి భవిష్యత్తులో మరిన్ని నిబంధనల ఉల్లంఘనలకు దారితీసే ప్రమాదం ఉందని పట్టణాభివృద్ధి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**వాస్తవాలు వెల్లడించాల్సిన అవసరం**

దూలపల్లి చైనా బజార్‌లో జరుగుతున్న ఈ నిర్మాణానికి సంబంధించి అనుమతులు ఉన్నాయా? ఉంటే ఏ శాఖ మంజూరు చేసింది? లేకపోతే ఎందుకు చర్యలు తీసుకోలేదు? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**చర్యలా...లేక మౌనమా?**

ఈ నిర్మాణంపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తారా? నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటారా? లేక మరో అక్రమ నిర్మాణంగా మిగిలిపోతుందా? అనేది ఇప్పుడు కొంపల్లి సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# విద్యార్థులపై అణిచివేతను నిరసిస్తూ ఇందిరాపార్క్ వద్ద బిఆర్ ఎస్ ఆందోళన

**కూకట్ పల్లి, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి):**

ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న అణిచివేత, దాష్టీకాలను నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద శనివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ గళాన్ని వినిపిస్తూ పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకపోవడం శోచనీయమన్నారు. దేశమంతా ఏకమై విద్యార్థులకు అండగా నిలుస్తున్నప్పటికీ, కేంద్రం కనీస మానవతా దృక్పథం లేకుండా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యార్థి లోకానికి కేంద్ర



ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పాలని, ఇందుకు బాధ్యులైన సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాటానికి మద్దతు కూడగట్టే ప్రయత్నాలు



- **26న జరిగే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని పిలుపు**

**కీసర, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి) :**

జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డును శాశ్వతంగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న స్వర్ణాంధ్రా డి.ఎన్.ఆర్. ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న అవగాహన సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గబ్బిలాలపేట, వికలాంగుల కాలనీలో పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించి ప్రజలకు అవగాహన కల్పించారు. గబ్బిలాలపేటలో జరిగిన కార్యక్రమానికి పోరాట కమిటీ కో కన్వీనర్, బి.ఎన్. ఆర్.కె.ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూర వెంకటయ్య అధ్యక్షత వహించారు. డంపింగ్ యార్డు కారణంగా ప్రజల ఆరోగ్యం,పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటున్నాయని, సమస్య పరిష్కారం కోసం ప్రజలంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం వికలాంగుల కాలనీలో ఎన్జీవో నాయకుడు శంకర్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కో కన్వీనర్ పెర్క సునీత మాట్లాడుతూ, డంపింగ్ యార్డు సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. జూలై 26న జరిగే సదస్సుకు ప్రజలు, ప్రజాసంఘాలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్, సీపీఐ, బి.ఎన్.ఆర్.కె.ఎస్,వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# కొమరవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి యాదవ సంఘాలకు ఆహ్వానం...



- **సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్**

**మనోహరాబాద్, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి నవీన్ ):**

ఈ నెల 26న సిద్దిపేట జిల్లా లో జరగనున్న కొమరవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మనోహరాబాద్ మండలంలోని యాదవ సంఘాల నాయకులకు శుక్రవారం ఆహ్వాన పత్రికలను అందజేశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మరియు మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం. రఘునందన్ రావు ఆదేశాల మేరకు బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్, మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ యాదవ సంఘాల ప్రతినిధులను కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నత్తి మల్లేష్ మాట్లాడుతూ కొమరవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం సిద్దిపేట జిల్లా ప్రజలతో పాటు కొమరవెల్లి మల్లికార్జున స్వామి భక్తుల దశాబ్దాల చిరకాల ఆకాంక్ష నెరవేరిన సందర్భమని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల భక్తులకు, స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది కీలక మైలు రాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యాదవ సంఘాల నాయకులు, భక్తులు, ప్రజలు ఈ నెల 26న పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, కొల్తూరి నరేష్ గౌడ్, ఆనంద్ యాదవ్, నవీన్ యాదవ్, లింగం రాజు, గణేష్ యాదవ్, సందీప్ రామస్వామి, బీజేపీ కార్యకర్తలు, యాదవ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# బొడ్రాయి (నాభి శిల) 15వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**కీసర, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి) :**

మేడ్చల్ నియోజకవర్గం కీసర మండలం చిర్యాల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి (నాభి శిల) 15వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు,మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజల్లో పాల్గొని గ్రామ ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షిస్తూ ఇటువంటి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎగువపల్లె గ్రామంలో ఘనంగా ఆత్మీయ సమావేశం



**లింగాల జులై 24 నవజ్యోతి ప్రతినిధి**

లింగాల మండలం ఎగువపల్లి గ్రామంలో ఉండే ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి, పాఠశాలలను అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు స్కూల్ టీచర్ శివ శకుంతలమ్మా మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో బాగా చదివే తెలివైన పిల్లలు ఉన్నారన్నారు. కార్పొరేట్ స్కూళ్లలో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధిస్తున్న వారంతా పల్లెటూరు పిల్లలేనన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల తీరుతెన్నులను నిత్యం పరిశీలించాలన్నా మీ పిల్లలను గొప్ప స్థాయిలో ఉండేలా వారికి పాఠాలు వివరిస్తామని తెలిపారు అలాగే టీచర్ పిల్లల తల్లిదండ్రులతో కలిసి వారి వారి పిల్లలగురించి అడిగి తెలుసు కున్నారు అలాగే పిల్లల తల్లిదండ్రులకు కొన్ని సూచనలు తెలిపారు స్కూల్ నుంచి ఇంటికి రాగానే వారు హోంవర్క్ ఎలా రాసు కుంటున్నారు దగ్గరుండి చూసుకోవాలని తల్లిదండ్రులకు వివరించారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఓటు హక్కును కాపాడుకోండి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి):ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములై ఓటు హక్కును కాపాడుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితా పరిశీలనలో అలసత్వం వహించకుండా కనీసం 15 నిమిషాల సమయం కేటాయించాలని సూచించారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో స్థానికంగా అందుబాటులో ఉండే బిఎల్‌ఓ, బిఎల్‌ఏలను సంప్రదించి ఓటు వివరాలు సరిచూసుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైన సాధనమని, అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును పదిలపరుచుకోవాలని పిలుపునిచ్చారు.

# కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా 2 వేల మందికి చీరల పంపిణీ



**కూకట్ పల్లి, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి):**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేదలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై 2 వేల మంది నిరుపేద మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఫ్లెక్సీలు, పూలబోకేలు, శాలువాలకు అనవసర ఖర్చు చేయకుండా ఆ సొమ్మును పేదల సంక్షేమానికి ఉపయోగించాలని కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకే ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కేటీఆర్ నిరంతరం ప్రజల సంక్షేమం గురించే ఆలోచిస్తారని, కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ అభివృద్ధిలో నాయకులందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ జనరల్ సెక్రటరీ హరనాథ్, సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భాగ్యనగర్ కాలనీలో శానిటేషన్ తనిఖీ చేసిన డిసి చాముండేశ్వరి

**కూకట్ పల్లి, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి):**



ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి శుక్రవారం శానిటేషన్ కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాలనీలో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియను ఆమె స్వయంగా పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏఈ ఎస్‌డబ్ల్యూఎమ్, ఎస్‌ఆర్‌పి, ఎస్‌ఎఫ్ ఏలతో పాటు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంత్యక్రియలో పాడేమోసిన మహిపాల్ రెడ్డి

## మాతృ వియోగం పొందిన భాస్కర్ రెడ్డి కుటుంబనికి మనో ధైర్యం కల్పించాలి : చిట్కూల మహిపాల్ రెడ్డి

## భారీగా పాల్గొన్న గ్రామస్తులు, నాయకులు.....



**తూప్రాన్ , 24 జులై ( నవజ్యోతి ప్రతినిధి నవీన్ ) :**

తూప్రాన్ మండలం గుండ్రేడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊమ్మన్నగారి భాస్కర్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన చిట్కూల మహిపాల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి తల్లి రాజమణి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నేడు తుది శ్వాస విడిచి స్వర్గస్తురాలైన విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు చిట్కూల మహిపాల్ రెడ్డి గుండ్రేడ్డిపల్లి గ్రామంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు, అనంతరం అంత్యక్రియలలో పాల్గొని పడేమోసిన మహిపాల్ రెడ్డి. అంత్యక్రియలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆట వస్తువుల పంపిణీ

**కూకట్ పల్లి, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి):**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినోత్సవం సందర్భంగా 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా బాగ్ అమీర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు విద్యా, ఆట వస్తువులను పంపిణీ చేశారు. విద్యార్థులకు బ్యాగులు, భోజన ప్లేట్లతో పాటు క్యారమ్, చెస్ బోర్డులు, ఇతర క్రీడా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కేటీఆర్ పిలుపుమేరకు ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ క్రీడా వస్తువులు విద్యార్థుల మానసిక వికాసానికి, ప్రశాంతతకు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, నాయకులు పెద్ద భాస్కరరావు, భద్రయ్య, కృష్ణారావు పాల్గొన్నారు.

# పూడూరు విద్యార్థిని శ్రీ లాస్యకు అంతర్జాతీయ స్వర్ణ రికార్డుల పురస్కారం

**మేడ్చల్, జూలై 24(నవజ్యోతి ప్రతినిధి )**



మేడ్చల్ మండలం పూడూరు గ్రామానికి చెందిన ప్రథమ విద్యార్థిని తోకల శ్రీ లాస్య అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించారు. కూచిపూడి నృత్యంలో ఆమె కనబరిచిన విశిష్ట ప్రతిభకు గాను 'సార్వత్రిక స్వర్ణ రికార్డుల' (యూనివర్సల్ బుక్ of గోల్డెన్ రికార్డ్స్ ) సంస్థ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందజేసింది. తోకల శ్రీ లాస్య, పదో తరగతి (నాగార్జున మాంటిస్సోరి ఉన్నత పాఠశాల, మేడ్చల్). నృత్య గురువు, డాక్టర్ గల్వ యుగమణి (నాట్య మయూరి కళాక్షేత్రం). హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్. యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ చైర్మన్ జునాపూడి రవివర్మ, ఈ అరుదైన కార్యక్రమంలో శ్రీ లాస్య తల్లిదండ్రులు తోకల శ్రీనివాస్, ప్రశాంతి దంపతులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నృత్య గురువు డాక్టర్ గల్వ యుగమణి మాట్లాడుతూ.. శ్రీ లాస్య కఠిన శ్రమ, అంకితభావమే ఈ పురస్కారానికి అర్హత సాధించిపెట్టాయని కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. స్థానిక పాఠశాల యాజమాన్యం, నాట్య మయూరి కళాక్షేత్రం సభ్యులు, పూడూరు గ్రామ పెద్దలు శ్రీ లాస్యను ఘనంగా సత్కరించారు. ఒక మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థిని అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం మేడ్చల్ ప్రాంతానికే గర్వకారణమని వారు హర్షం వ్యక్తం చేశారు.

# రామాయంపేట లో అంగరంగ వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

- **ప్రజల సుఖశాంతి, సమృద్ధి కోసం ప్రత్యేక పూజలు : మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు.**

**రామాయంపేట, జూలై 24 ( నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ) :**

రామాయంపేట పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పాడిపంటలు బాగా పండాలని కోరుకుంటూ శ్రీ జగన్నాథ రథయాత్రను నిర్వహిస్తున్నట్లు రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు తెలిపారు.శుక్రవారం రామాయంపేట పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య భవనం నుంచి ప్రారంభమైన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. సిద్దిపేట ఇస్కాన్ దేవాలయం నుంచి తీసుకొచ్చిన శ్రీ జగన్నాథుని రథాన్ని ఆర్యవైశ్య భవనం వద్ద రంగురంగుల పూలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు, ఆమె భర్త నాగరాజు దంపతులు రథానికి తాడు లాగి యాత్రను ఘనంగా ప్రారంభించారు.రథయాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భక్తి పారవశ్యంతో కొనసాగింది. "జై జగన్నాథ్" నినాదాలతో మార్మోగిన వీధుల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు హారతులు ఇచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించగా, యువకులు భక్తిగీతాలు, భజనలతో రథయాత్రను మరింత ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగించారు. రథయాత్ర సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి నృత్యాలు, ఆధ్యాత్మిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన భక్తులు చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు మరియు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పబ్బా సత్యనారాయణ మాట్లాడుతూ, జగన్నాథ స్వామి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తూ భక్తి భావనను పెంపొందించుకోవాలని, ప్రతిరోజూ దైవచింతన చేస్తే మనశ్శాంతితో పాటు ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని అన్నారు.రథయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా రామాయంపేట ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవనీత గణేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పబ్బా సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి వనిత క్లబ్ సభ్యులు, వ్యాపారవేత్తలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథయాత్రను విజయవంతం చేశారు.

# 1/70 చట్టాన్ని బలహీనపరిస్తే ఆదివాసుల ఆగ్రహ జ్వాలలు తప్పవు

- **జీవో నంబర్ 3 ను వెంటనే పునరుద్ధరించాలి .**
- **రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు తుడుందెబ్బ పోరాట శంఖారావం.**
- **ఆగస్టు 9న నల్ల దుస్తులతో రాష్ట్రవ్యాప్త నిరసనలు.**
- **ఆగస్టు 17న ఎమ్మార్వోలు, ఎమ్మెల్యేలకు మెమోరాండాలు.**

**వాజేడు నవజ్యోతి ప్రతినిధి. జూలై24: ఏటూరు నాగారం.**



ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చంద మహేష్ అధ్యక్షతనఏటూరు నాగారం లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య, జాతీయ ఉపాధ్యక్షులు పొడెం రత్నం, యాసం రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్, రాష్ట్ర కార్యదర్శులు వట్టం జనార్ధన్, చింత కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ఆదివాసీల భూహక్కులు, రాజ్యాంగ హక్కులు, షెడ్యూల్డ్ ఏరియా రక్షణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూములు, అటవీ హక్కులు, రాజ్యాంగబద్ధమైన రక్షణలను కాపాడే 1/70 చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 1/70 చట్టంపై ఎలాంటి దాడి జరిగినా తుడుందెబ్బ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలతో ప్రభుత్వాన్ని నిలదీస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా, ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కీలకమైన 3 జీవో ను ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడం సహించబోమని, ఆదివాసీల భూములు, అడవులు, సహజ వనరులను కాపాడేందుకు తుడుందెబ్బ ఉద్యమం మరింత ఉధృతం కానుందని స్పష్టం చేశారు. సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు. ఇలా ఉన్నాయి. ఆగస్టు 6న తుడుందెబ్బ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామం, ప్రతి మండలంలో తుడుందెబ్బ జెండా ఆవిష్కరణతో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ చట్టాలను ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు, నల్ల టోపీలు, నల్ల టీ-షర్టులు ధరించి భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. ఆగస్టు 17న రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల తహసిల్దార్లకు వినతి పత్రాలు సమర్పించాలి .ఆగస్టు 22, నుండి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ,ఏజెన్సీ ప్రాంత శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, రాష్ట్రంలో ఉన్న మన్ననూరు, ఉట్నూరు, ఏటూరు నాగారం, భద్రాచలం ఐటీడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్లకు , జిల్లా కలెక్టర్లకు ఆదివాసీ గిరిజన సమస్యలు, 1/70 చట్ట పరిరక్షణ, 3 జీవోను పునరుద్ధరణ, భూహక్కుల అమలు, అటవీ హక్కుల రక్షణ తదితర అంశాలపై సమగ్ర మెమోరాండాలు సమర్పించాలని నిర్ణయించారు.నాయకులు మాట్లాడుతూ, గిరిజనేతరులు వన్ బై సెవెన్ పై ఆదివాసీ ప్రాంతాల్లో 100% సర్పంచులకు ఏ విధంగా సర్పంచులను ఎన్నిక చేస్తారని సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందనీ, ఈ సమస్య పైన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదిలాబాద్ వరంగల్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివాసి సంఘాలను ఐక్యం గా ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని ఆదివాసులకు పిలుపునిస్తూ,ఆదివాసీ చట్టాలు,హక్కులను కాలరాసే ప్రభుత్వాలకు తుడుందెబ్బ ఉద్యమమే సమాధానం ఇస్తుందని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు, చలో కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం సురేష్, మాజీ ప్రధాన కార్యదర్శి కాపుల సమ్మయ్య, ఉపాధ్యక్షులు సిద్దబోయిన సర్వేశ్వరావు, కుచ్చింటి చిరంజీవి, లాయర్ చింత సమ్మయ్య, చింత సోమరాజు, వాసం శ్రావణ్, కోట సంపత్, పొడెం నర్సింగరావు, విజయ్, బిక్షపతి, ఏటూరునాగారం మండల అధ్యక్షులు తాటి నీలాద్రి, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు గొంది కిరణ్, తాడ్వాయి మండల అధ్యక్షుడు చంద నవీన్, ఆలం రాంబాబు, వెంకటాపురం మండల అధ్యక్షుడు కనితి వెంకటకృష్ణతో పాటు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆగస్టు 3 వరకు బస్ పాస్ గడువు పొడిగింపు

- అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో నిర్ణయం
- టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి వెల్లడి



**సంగారెడ్డి, జూలై 23 (నవజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పాత బస్ పాస్‌ల చెల్లుబాటు గడువును ఆగస్టు 3 వరకు పొడిగించినట్లు టియుడబ్ల్యూజే (ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, 2026–2028 సంవత్సరాలకు సంబంధించిన అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ వివిధ దశల్లో కొనసాగుతోందని, అర్హులైన జర్నలిస్టులకు కార్డులు అందజేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. కోర్టు ఉత్తర్వుల మేరకు అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు గడువును వచ్చే నెల ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో, రాష్ట్ర మరియు జిల్లా స్థాయి పాత్రికేయుల పాత బస్ పాస్‌ల చెల్లుబాటును కూడా జూలై 23 నుంచి ఆగస్టు 3, 2026 వరకు (12 రోజులు) పొడిగించినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారితో పాటు ఆర్టీసీ అధికారులకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయంతో జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్ పాస్‌లను వినియోగించుకునే అవకాశం కల్పించారని బండారు యాదగిరి పేర్కొన్నారు.

# అధికారులు పట్టించుకోకపోవడంతో ఆటో డ్రైవర్ శ్రమదానం..

- గుంతలు పూడ్చి ఆదర్శంగా నిలిచిన సందీప్.
- లక్ష్మాపూర్–దంతేపల్లి రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు స్వచ్ఛంద సేవ

**రామాయంపేట,జూలై 24 ( నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని లక్ష్మాపూర్ నుంచి దంతేపల్లి వరకు ఉన్న ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఓ ఆటో డ్రైవర్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి గుంతలను పూడ్చడం స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది. అధికారుల నిర్లక్ష్యం మధ్య తన వంతు సామాజిక బాధ్యతగా శ్రమదానం చేసి రహదారిని ప్రయాణానికి అనుకూలంగా మార్చేందుకు చేసిన ప్రయత్నం అందరికీ ఆదర్శంగా నిలిచింది.లక్ష్మాపూర్–దంతేపల్లి రహదారిపై చాలా కాలంగా భారీ గుంతలు ఏర్పడటంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ గాయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.ఈ సమస్యపై గ్రామస్థులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆటో డ్రైవర్ సందీప్ స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. తన ఆటోలో కంకర, మట్టి తీసుకొచ్చి రహదారిపై ఉన్న గుంతలను శ్రమదానంతో పూడ్చివేశారు. వాహనదారులు సురక్షితంగా ప్రయాణించాలనే ఉద్దేశంతో ఈ పని చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ సందీప్



మాట్లాడుతూ, "ప్రజల ప్రాణాల కంటే విలువైనది మరొకటి లేదు. అధికారులు స్పందించే వరకు ఎదురు చూడడం కంటే మనకు చేతనైన సేవ చేయడం మంచిదనే ఉద్దేశంతో గుంతలను పూడ్చాను. ఈ రహదారిపై ప్రతిరోజూ అనేక మంది ప్రయాణిస్తున్నారు. ప్రమాదాలు రగకుండా ఉండాలంటే వెంటనే శాశ్వత మరమ్మతులు చేపట్టాలి" అని అన్నారు.సందీప్ సేవాభావాన్ని స్థానికులు, వాహనదారులు అభినందించారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి లక్ష్మాపూర్–దంతేపల్లి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# దంతేపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతం పంపిణీ..

- పౌష్టికాహారంపై అవగాహన.
- సర్పంచ్ మాస్కురి బాలరాజు ఆధ్వర్యంలో బాలామృతం,ఉచిత దుస్తుల పంపిణీ
- తల్లి–బిడ్డ ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం...

**రామాయంపేట,జూలై 24 ( నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ) :**



తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా దంతేపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్పంచ్ మాస్కురి బాలరాజు ఆధ్వర్యంలో బాలామృతం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, బాలామృతం, ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ మాత్రలను తప్పనిసరిగా వినియోగించాలని వైద్య సిబ్బంది సూచించారు. గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, చిన్నారులకు నిర్ణీత సమయంలో అన్ని టీకాలు వేయించాలని వివరించారు.అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఉచిత దుస్తులను పంపిణీ చేశారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం కీలకమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాస్కురి బాలరాజు, ఏఎన్ఎం అనిత, ఆశా వర్కర్లు రాధిక, లక్ష్మీనర్సవ్వ, అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అలంఖాన్ గూడ లో తాగునీటి కోసం ప్రజల తిప్పలు..!

- మూడేళ్లుగా పరిష్కారం కాని నీటి సమస్య – అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం...
- గ్రామంలో ఉండాల్సిన సర్పంచ్ నగరంలోనే ఉంటే ప్రజల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి..?
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తీరుతాయని అనుకున్నాం కానీ కష్టాలే పెరిగాయి"...
- గ్రామస్తుడు దమ్మన్నగారి శివకుమార్ రెడ్డి...

**ఉమ్మడి రంగారెడ్డి/ శంకర్ పల్లి, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి శివారెడ్డి) :**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలంలోని అలంఖాన్ గూడ గ్రామంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. గత మూడు సంవత్సరాలుగా గ్రామ ప్రజలు తీవ్రమైన నీటి కష్టాలు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఎన్నోసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, శాశ్వత పరిష్కారం చూపడంలో పూర్తిగా విఫలమయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ




సర్పంచ్‌ను కలిసి సమస్య వివరించేందుకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లగా కార్యాలయానికి తాళం వేసి ఉండటం ప్రజలను మరింత నిరాశకు గురి చేసింది. గ్రామస్తుల సమాచారం ప్రకారం, గ్రామ సర్పంచ్ ఎక్కువగా నగరంలోనే ఉంటారని, గ్రామంలో ముఖ్య కార్యక్రమాలు ఉన్నప్పుడు మాత్రమే వస్తారని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాల్సిన ప్రజాప్రతినిధి గ్రామానికి అందుబాటులో లేకపోతే గ్రామాభివృద్ధి ఎలా జరుగుతుందని వారు ప్రశ్నిస్తున్నారు.

**మిషన్ భగీరథ నీరు ఎక్కడ..?**

గత ప్రభుత్వ హయాంలో మహిళలు బిందెలతో నీళ్లు మోసుకెళ్లే కష్టాలు లేకుండా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించే కార్యక్రమాన్ని అమలు చేశారని గ్రామస్తులు గుర్తు చేశారు. ప్రస్తుతం నీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు మళ్లీ పాత పరిస్థితులనే ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



**పన్నులు కట్టే ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదా..?**

గ్రామ ప్రజలు క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ వారి ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యను అధి కారులు పట్టిం చుకోకపోవడం బాధాకర మని గ్రామస్తులు మండిపడ్డారు. ప్రజల సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.

**దమ్మన్నగారి శివకుమార్ రెడ్డి ఏమన్నారు..?**

గ్రామ వాస్తవ్యుడు దమ్మన్నగారి శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమస్య మాకు కొత్తది కాదు. గతంలో కూడా అధికారులకు, ప్రస్తుతం వాట్సాప్ గ్రూపుల ద్వారా కూడా పలుమార్లు ఫిర్యాదు చేశాం. అయినా ఎలాంటి చర్యలు లేవు. ఎన్నికల సమయంలో ఇంటింటికీ వచ్చి ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నాయకులు ఇప్పుడు కనిపించడం లేదు. వార్డు సభ్యులకు చెబితే సర్పంచ్‌కు చెప్పామని అంటున్నారు. కానీ సర్పంచ్ గ్రామంలోనే లేకపోవడం ప్రజలకు మరింత ఇబ్బందిగా మారింది. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా కష్టాలు తీరుతాయని నమ్మి ఓటు వేశాం. కానీ ఇప్పటికీ తాగునీటి సమస్య పరిష్కారం కాలేదు. ఇకనైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. లేకపోతే కలెక్టర్‌ను, అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తాం. ప్రజలను నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో తగిన సమాధానం ఇస్తాం అని హెచ్చరించారు.

**జిల్లా కలెక్టర్, ప్రభుత్వానికి గ్రామస్తుల విజ్ఞప్తి...**

అలంఖాన్ గూడ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి గ్రామం లోని తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతున్నారు. తాగునీరు ప్రజల హక్కు అని, రాజకీయాలకు అతీతంగా ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# డిజిటలైజేషన్ 50 శాతానికి తగ్గకూడదు: డిసి చాముండేశ్వరి

**కూకట్ పల్లి, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి):**

ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 పరిధిలోని అల్లాపూర్ సొసైటీలో గల పోలింగ్ స్టేషన్లు 485, 490లను శుక్రవారం ఏఈఆర్ఓ, డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు, సవరణల డిజిటలైజేషన్ ప్రక్రియపై బిఎల్‌ఓలతో సమీక్ష నిర్వహించారు.డిజిటలైజేషన్ వేగాన్ని పెంచాలని, ఏ దశలోనూ నమోదు శాతం 50 కంటే తక్కువగా ఉండకూడదని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన భర్తీ చేసిన దరఖాస్తు ఫారాలన్నింటినీ వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లోపాలు ఉంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలింగ్ కేంద్రాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శాకాంబరీ దేవిగా భ్రమరాంబా దేవి దర్శనం



**కూకట్ పల్లి, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి):**

ఆషాఢ మాసం పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం శాకాంబరీ దేవి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రకరకాల పండ్లు, కూరగాయలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ పూజా కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. శనివారం రోజున భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్, షౌకత్ అలీ మున్నా, రఘుతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఓటు మ్యాపింగ్ ను పరిశీలించిన దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి):**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ నగర్‌లో జరుగుతున్న ఓటు మ్యాపింగ్ ప్రక్రియను డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఓటును పరిరక్షించుకోవాలని కోరారు.బిఎల్‌ఓలు అందజేసే ఫారంలో వివరాలు సరిగ్గా నమోదు చేయాలని, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రెండు చోట్ల ఉన్న ఓట్లను, నకిలీ ఓట్లను తొలగించేలా కృషి చేయాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, గోపాల్, షౌకత్ అలీ మున్నా, సీఓ ముస్తఫా పాల్గొన్నారు.

# మాధవరం హైట్స్ లో దొంగ నీటి కనెక్షన్ గుట్టు రట్టు





**కూకట్ పల్లి, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి):**

ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని మాధవరం హైట్స్ అపార్ట్‌మెంట్‌లో కొన్నేళ్లుగా కొనసాగుతున్న అక్రమ మంజీరా నీటి కనెక్షన్ వ్యవహారం వెలుగుచూసింది. 12 ఏళ్ల క్రితం తీసుకున్న కనెక్షన్‌తో 60 ఫ్లాట్లున్న అపార్ట్‌మెంట్‌కు 24 గంటలు నీటి సరఫరా పొందుతూ, నెలకు కేవలం రూ.15 వేల బిల్లు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.పైప్‌లైన్ పగిలి రోడ్డుపై నీరు పారుతుండగా ప్రైవేట్ వ్యక్తులతో రిపేర్ చేయిస్తుండటంతో స్థానికులు నిలదీశారు. సమాచారం అందుకున్న అధికారులు నీటి సరఫరా నిలిపివేశారు. కిందిస్థాయి సిబ్బంది సహకారంతోనే ఈ వ్యవహారం నడిచిందని అనుమానిస్తున్నారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు.

# నీట్ అక్రమాలపై గళమెత్తిన రాహుల్ గాంధీని అరెస్టు దుర్మార్గం : కాంగ్రెస్ నేత కాట్రియాల్ రాజు

## విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడిన రాహుల్‌ను అరెస్టు చేయడం దారుణం.

**రామాయంపేట, జులై 24 ( నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ) :**



ఢిల్లీలో నీట్ (NEET) పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని రామాయంపేట మండలం కాట్రియాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కాట్రియాల్ రాజు తీవ్రంగా ఖండించారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పేపర్ లీకేజీ అంశంపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన సమయంలో, ఆ అక్రమాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు.విద్యార్థులకు న్యాయం చేయాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత తీసుకురావాలని రాహుల్ గాంధీ చేస్తున్న డిమాండ్లను అణచివేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ప్రజల గొంతును అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని, నీట్ పేపర్ లీకేజీ పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాట్రియాల్ రాజు డిమాండ్ చేశారు.

# అర్హత ఉన్నా ఉపాధ్యాయ పోస్టు ఇవ్వలేదని ఫిర్యాదు

**సంగారెడ్డి, జూలై 24 (నవజ్యోతి ప్రతినిది) :**

కొండాపూర్ మండలం, గంగారం గ్రామంలోని ఫ్రీ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టు భర్తీ ప్రక్రియలో తనకు అన్యాయం జరిగిందని మేదరి వరమ్మ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. తాను పీజీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేయడంతో పాటు గతంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్‌గా సేవలందించానని, పోస్టుకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తనను ఎంపిక చేయలేదని ఆమె పేర్కొన్నారు. అర్హతలు లేని వ్యక్తికి ఉపాధ్యాయ పోస్టు కేటాయించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆ పోస్టుకు దరఖాస్తు చేసిన అభ్యర్థులందరి విద్యార్హతలు, అనుభవ ధ్రువపత్రాలు, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను కోరారు. ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించలేదనే అనుమానాలు ఉన్నందున నిష్పక్షపాత విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, అర్హతల ఆధారంగా తనకు న్యాయం చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# నవజ్యోతి కథనానికి స్పందన

## 125 బ్లాక్ లో చెట్ల నరికివేతపై అటవీ శాఖ చర్యలు.. రూ.20 వేల జరిమానా విధింపు






**కీసర, జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి) :**

కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని 125 బ్లాక్ వద్ద అనుమతి లేకుండా చెట్లను నరికివేసి షెడ్ నిర్మాణ పనులు చేపట్టిన ఘటనపై నవజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అటవీ శాఖ అధికారులు స్పందించారు.ఘటనపై విచారణ నిర్వహించిన అధికారులు సంబంధిత వ్యక్తులపై రూ.20,000 జరిమానా (చలానా) విధించి వసూలు చేశారు. చెట్ల నరికివేత అంశాన్ని స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మీడియాలో వెలుగులోకి రావడంతో అటవీ శాఖ వెంటనే స్పందించి చర్యలు చేపట్టింది.ప్రజా ఆస్తులు,పర్యావరణ పరిరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని అధికారులు స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన నవజ్యోతి కథనానికి అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ భూములు, చెట్ల పరిరక్షణపై మరింత కఠిన నిఘా ఏర్పాటు చేసి, ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని వారు కోరారు.ఫారెస్ట్ కార్యాలయంలో మేడ్చల్–మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజ్ ముదిరాజ్, షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని నరేష్, మున్సిపల్ సూపర్వైజర్ సోపెటి వెంకట్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ చేపట్టాలని డీఈఓకు టీటీయూ వినతి

**సంగారెడ్డి, జూలై 24 (నవజ్యోతి ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియను తక్షణమే చేపట్టి, పాఠశాలల్లో ఏర్పడిన ఉపాధ్యాయుల కొరతను నివారించాలని కోరుతూ తెలంగాణ టీచర్స్ యూనియన్ (టీటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీటీయూ జిల్లా అధ్యక్షుడు పి. ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో పాటు కొందరు ఉపాధ్యాయులపై అదనపు పని భారం పడుతున్నందున విద్యాబోధన ప్రభావితమవుతోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే అవసరమైన పాఠశాలల్లో నిబంధనలకు అనుగుణంగా వర్క్ అడ్జస్ట్మెంట్ చేపట్టాలని కోరారు. యూనియన్ సహాధ్యక్షుడు బట్టు నర్సింహా రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, నిబంధనల మేరకు పారదర్శకంగా ఉపాధ్యాయుల సర్దుబాట్లు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుభూతితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని డీఈఓను కోరారు.

# నియోజకవర్గం అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ తో ఎమ్మెల్యే మర్రి భేటీ

**అల్వాల్/జూలై 24, (నవజ్యోతి ప్రతినిధి):-**



మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చర్చించిన ప్రధాన అంశాలు నియోజకవర్గంలో అసంపూర్ణంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడం.మచ్చ బొల్లారం లో గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఏర్పాటు కోసం సుచిత్ర–బోయిన్‌పల్లి ప్రధాన రహదారి లోని డైరీ ఫార్మ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆర్మీ భూమిలో ఒక ఎకరం స్థలం కేటాయించడం.అల్వాల్ గ్రామకంఠం స్థలంలో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించి గ్రామకంఠం భూమిని పరిరక్షిస్తూ ఫైర్ స్టేషన్ నిర్మాణం చేపట్టడం.అల్వాల్ లోని బాలసదన్ సఖి సెంటర్ సమీపంలో సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడం పేద,మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న సర్వే నంబర్లను అర్బన్ సీలింగ్ ల్యాండ్స్,వక్ఫ్ బోర్డు ప్రాపర్టీస్ నిషేధిత జాబితా (22–A) నుండి తొలగించే చర్యలు చేపట్టడం.కౌకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆర్మీ భూమి–ప్రభుత్వ భూమి సరిహద్దులను నిర్ధారించి ప్రహరీ నిర్మాణానికి మార్గం సుగమం చేయడం కౌకూర్ దర్గా నుండి సింగాయిపల్లి బిట్స్ పిలానీ వరకు రహదారి నిర్మాణం చేపట్టడం కౌకూర్ చెరువు నుండి యాప్రాల్ చెరువుకు వెళ్లే నీటి ప్రవాహ నాలాను ఆక్రమణల నుంచి పరిరక్షించడం ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం ద్వారా అర్హులైన పేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు ప్రభుత్వ సేవలు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ఫైజాన్ అహ్మద్,ఐఏఎస్ ఎమ్మెల్యే సమర్పించిన వినతి పత్రాలను పరిశీలించి సంబంధిత శాఖలతో చర్చించి సాధ్యమైనంత త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించారు.

# పారాక్వాట్ గడ్డి మందు పై దేశవ్యాప్త నిషేధానికి కేంద్రం కీలక అడుగు

- **రైతులు నిషేధిత మందును వినియోగించొద్దు : ఏవో ప్రవీణ్ కుమార్.**

**రామాయంపేట, జూలై 24 ( నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ )**



తెలంగాణలో ఇప్పటికే పారాక్వాట్ డైక్లోరైడ్ (Paraquat Dichloride) గడ్డి మందు వినియోగంపై తాత్కాలిక నిషేధం అమల్లో ఉండగా, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా ఈ ప్రమాదకర కలుపు నివారణ మందుపై పూర్తి స్థాయి నిషేధం విధించే ప్రక్రియను ప్రారంభించింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ సందర్భంగా రామాయంపేట మండల వ్యవసాయ అధికారి (ఏవో) ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, పారాక్వాట్ డైక్లోరైడ్ అత్యంత ప్రమాదకర రసాయనమని, రైతులు ఈ మందును వినియోగించకుండా ప్రభుత్వ సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిషేధిత లేదా పరిమితి విధించిన పురుగుమందులను కొనుగోలు చేయడం, విక్రయించడం, వినియోగించడం చట్టవిరుద్ధమని తెలిపారు.నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం ఈ గడ్డి మందు కొద్దిపాటి మోతాదులో శరీరంలోకి వెళ్లినా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు. దీనికి ప్రత్యేక విరుగుడు (Antidote) లేకపోవడంతో చికిత్స క్లిష్టంగా మారుతుందని, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం కీటకనాశన చట్టం–1968 ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్ దిగుమతి, తయారీ, రవాణా, నిల్వ, పంపిణీ, విక్రయం, వినియోగంపై నిషేధం విధించే ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మాత్రమే ప్రత్యామ్నాయ కలుపు నివారణ పద్ధతులు, అనుమతించిన గడ్డి మందులను ఉపయోగించాలని సూచించారు. వ్యవసాయంలో రైతుల ఆరోగ్య రక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా ముఖ్యమని, సందేహాలుంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఏవో ప్రవీణ్ కుమార్ కోరారు.

# నీట్ పేపర్ లీకేజీ పై పారదర్శక విచారణ జరపాలి – యూఎస్ఎఫ్ఐ

- **ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జీకి నిరసనగా రామాయంపేటలో జూనియర్ కళాశాలల బంద్**

**రామాయంపేట,జూలై 24 ( నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ) :**




నీట్ (NEET) పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (యూఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు, యువతపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో జూనియర్ కళాశాలల బంద్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జగన్, మండల ఇన్‌చార్జి బాబు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిన నీట్ పేపర్ లీకేజీ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించాలని డిమాండ్ చేశారు. జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీ జరపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.లాఠీచార్జీలో గాయపడిన విద్యార్థులను కేంద్ర మంత్రులు పరామర్శించి వారికి న్యాయం చేయాలని కోరారు. నీట్ పరీక్ష నిర్వహణలో తీవ్ర వైఫల్యం చోటుచేసుకున్నందున ★నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA)★ను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు ప్రశ్నిస్తే లాఠీలతో సమాధానం చెప్పడం సరైన విధానం కాదని, విద్యార్థుల గొంతు నొక్కే చర్యలను యూఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ మండల

# 'ఇండస్ట్రియల్ కారిడార్'కు గుంతల శాపం..!

- **వర్షం వస్తే రోడ్డు మాయం...ప్రమాదమే ప్రత్యక్షం..!**
- **అభివృద్ధి మాటల్లోనే...రోడ్లు మాత్రం గుంతల్లోనే..!**
- **పన్నులు ప్రజలవి...బాధలు కూడా ప్రజలవేనా..?**
- **దూలపల్లి–జీడిమెట్ల రహదారి...మరమ్మతుల కోసం ఎదురుచూపులు..!**

**కుత్బుల్లాపూర్, జూలై 24: (నవజ్యోతి ప్రతినిధి)**



రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కీలకంగా నిలిచిన దూలపల్లి పారిశ్రామికవాడ నుంచి జీడిమెట్ల పారిశ్రామికవాడ వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రస్తుతం గుంతలతో నిండిపోయి వాహనదారులకు నరకయాతనగా మారింది. ప్రతిరోజూ వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు, పారిశ్రామిక వాహనాలు, లారీలు ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ రహదారి పరిస్థితి మాత్రం రోజురోజుకూ మరింత అధ్వానంగా మారుతోంది. కొంపల్లి ప్రాంతం జాతీయ రహదారి–44 తో పాటు ఔటర్ రింగ్ రోడ్ కు అనుసంధానమై ఉండటంతో ఈ రహదారిపై తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భారీ సరుకు రవాణా వాహనాలు కూడా పెద్దఎత్తున రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే భారీ గుంతలు, పాడైన రహదారి కారణంగా వాహనాల వేగం పూర్తిగా తగ్గిపోయి ట్రాఫిక్ సమస్యలు నిత్యకృత్యంగా మారాయి.

**వర్షం పడితే ప్రమాదాల పరంపర**

చినుకులు పడితే చాలు... రహదారిపై ఏర్పడిన గుంతలు నీటితో నిండిపోవడంతో అసలు రోడ్డు ఎక్కడుందో, గుంత ఎక్కడుందో గుర్తించడం కష్టమవుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడుతూ గాయాలపాలవుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ట్రాఫిక్‌కు తాళం..పరిశ్రమలకు ఇబ్బందులు**

భారీ లారీలు నెమ్మదిగా ప్రయాణించాల్సి రావడంతో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. దీంతో పరిశ్రమలకు ముడిసరుకు చేరడంలో ఆలస్యం, తయారైన ఉత్పత్తుల రవాణాలో అంతరాయం ఏర్పడుతోందని పరిశ్రమల నిర్వాహకులు చెబుతున్నారు. ఫ్యాక్టరీలకు వెళ్లే కార్మికులు, ఉద్యోగులు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**వాహనాలకు నష్టం..ప్రజలకు భారంగా మారిన మరమ్మతులు**

గుంతల రహదారిపై ప్రయాణించడం వల్ల ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు తరచూ దెబ్బతింటున్నాయి. టైర్లు, సస్పెన్షన్లు, ఇతర విడిభాగాలు పాడవడంతో వాహన యజమానులు వేల రూపాయలు మరమ్మతుల కోసం ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు.

**ఫిర్యాదులు చేసినా స్పందన ఎక్కడ..?**

రోడ్డు మరమ్మతుల కోసం పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. పారిశ్రామిక ప్రాంతానికి ఇంత కీలకమైన రహదారి దుస్థితిలో ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు.

Printed, Published, Owned by MANNE LAXMAN Printed at Saketh Publications, 312, Trinetra Complex, Sangareddy, Telangana 502001 Published from SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001 P.H: 9908123780, Email:navajyothinews@gmail.com, RNI no. TGTEL/25/A2372, EDITOR: MANNE LAXMAN